## విలేకరులు కావలెను
**పవర్** జాతీయ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఆసక్తి కలవారు, అనుభవం కలవారుసంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాలవారీగా విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఇంచార్జ్ : పొన్నం మహేష్‌గౌడ్
90004 88885

Dr.PRK
# పవర్
పోరాడితే పోయెదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప

## రామకృష్ణ హాస్పిటల్స్
పక్షవాతం, డిస్క్ సమస్యలు, నడుమునొప్పి మెడ నొప్పులకు పూర్తి చికిత్స కలదు.

నిరుపేదలకు ఉచిత వైద్యం
రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్
విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ
సెల్: 9849485100

సంపుటి : 01 సంచిక : 334 | శనివారం 5 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 4



## వచ్చే విద్యా సంవత్సరం నుంచే తరగతులు

# అందుబాటులోకి రావాలి

హైదరాబాద్, పవర్ న్యూస్

తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ పరిధిలోని మద్దూరు మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో విచ్చేసిన ఆయన, మద్దూరులో రూపుదిద్దుకుంటున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గురుకుల భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో స్వయంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాల భవనాన్ని మార్చి నెలలోగా వేగవంతంగా పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరం నుంచే విద్యార్థులకు తరగతులు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను

- సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- కొడంగల్ నియోజకవర్గంలో డిగ్రీ, గురుకుల భవన నిర్మాణాలను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- మద్దూరు మున్సిపల్ కేంద్రంలో రేవంత్ పర్యటన
- భూములిచ్చిన దాతలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్న సీఎం

ఆదేశించారు. భవన నిర్మాణాల పురోగతిని పరిశీలించిన రేవంత్ రెడ్డి... కళాశాల ప్రాంగణాన్ని మరింత విశాలంగా తీర్చిదిద్దేందుకు పక్కనే ఉన్న స్థలాన్ని వెంటనే సర్వే చేసి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంకను ఆదేశించారు. ఇదే సమయంలో గురుకుల భవన నిర్మాణానికి తమ అమూల్యమైన సొంత భూములను ఉచితంగా అందించిన దాతల ఉదారతను అభినందిస్తూ, వారికి వెంటనే 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేయాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. నిర్మాణ పనుల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీపడొద్దని స్పష్టం చేశారు.

## ఈ పని చేస్తే రేషన్ కార్డు కట్..



- తెలంగాణ సర్కారు కఠిన నిర్ణయం
- ప్రభుత్వం ఇచ్చిన సన్నబియ్యాన్ని విక్రయిస్తే రేషన్ కార్డులు రద్దు చేస్తామని హెచ్చరిక
- అర్హులైన పేదలకు ఇళ్లు ఇవ్వని సర్పంచుల పదవులు ప్రమాదంలో పడతాయని స్పష్టీకరణ
- పోడు భూముల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ
- కరువు సూచనల నేపథ్యంలో పామాయిల్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

2

## కొండా సురేఖ తొలగింపుపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందన



వివరాలు 2 లో..

## శ్రీశైలంలో విద్యుదుత్పత్తిని నిలిపేయండి

2



తెలంగాణకు కృష్ణా బోర్డు లేఖ

## ఫిబ్రవరి వరకు ఎల్‌నినో!

2



## సర్టిఫికెట్లు లేకున్నా అప్లై చేసుకోవచ్చు..

2

తెలంగాణలో కొత్త పింఛన్ దరఖాస్తుదారులకు ఉపశమనం ఆన్‌లైన్, మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం

## ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కేఆర్ఎంబీ కీలక సూచనలు




- ఉమ్మడి జలాశయాల్లో తగ్గిన నీటి నిల్వలు
- విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని విడుదల చేయవద్దని స్పష్టీకరణ
- తాగునీటి అవసరాలకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశం
- పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదలను నియంత్రించాలని సూచన

వివరాలు 2 లో..

# ఈ పని చేస్తే రేషన్ కార్డు కట్..

హైదరాబాద్, పవర్ న్యూస్

ప్రభుత్వం సంక్షేమ పథకాల కింద అందిస్తున్న సన్న బియ్యాన్ని లబ్ధిదారులు అక్రమంగా అమ్ముకుంటే వారి రేషన్ కార్డులను రద్దు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా హెచ్చరించారు. పేదల ఆకలి తీర్చడానికి ఉద్దేశించిన బియ్యాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పూతాని తండాలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి ప్రసంగించారు. కొంతమంది లబ్ధిదారులు ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యాన్ని బయట అమ్ముకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని మంత్రి తెలిపారు. ఇది చాలా తప్పుడు పద్ధతని, పేదల కోసం ఉద్దేశించిన పథకాలను దుర్వినియోగం చేయవద్దని హితవు పలికారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి, వారి రేషన్ కార్డులను రద్దు చేయడానికి కూడా వెనుకాడబోమని తేల్చి చెప్పారు.ఇక, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి, ముఖ్యంగా గుడిసెల్లో నివసించే వారికి తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. ఇళ్ల కేటాయింపులో పార్టీలకు అతీతంగా పేదరికాన్నే ప్రామాణికంగా తీసుకోవాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సర్పంచులు తమ పదవులు కోల్పోవాల్సి వస్తుందని గట్టిగా హెచ్చరించారు.ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదై పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని, తీవ్ర కరువు పరిస్థితులు ఎదురుకావచ్చని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని తుమ్మల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే పామాయిల్ పంట సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. పామాయిల్ సాగు చేసేవారికి అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని భరోసా ఇచ్చారు.రైతులకు భరోసా కల్పిస్తూ, రఘునాథపాలెం మండలానికి శుక్రవారం రాత్రికే సాగునీటిని విడుదల చేస్తున్నామని, రైతులు మరుసటి రోజు మోటార్లు ఆన్ చేసుకోవచ్చని తెలిపారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఉన్నవారికి బోరుబావుల అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న పోడు భూముల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.అభివృద్ధి పనుల గురించి ప్రస్తావిస్తూ, మండలంలో రూ.75 కోట్లతో 200 డంపర్ రోడ్లతో పాటు పొలాలకు వెళ్లే దారులను నిర్మిస్తామని ప్రకటించారు. విద్య యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన ఆయన, త్వరలోనే ఒక స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కొండా సురేఖ తొలగింపుపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందన

కొండా సురేఖ తొలగింపు నిర్ణయం బాధాకరమన్న టీపీసీసీ చీఫ్

అయితే పార్టీ క్రమశిక్షణే అత్యంత ముఖ్యమని స్పష్టీకరణ

హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవని హెచ్చరిక

పార్టీలోనే కొనసాగితే సురేఖకు అవకాశాలు ఉంటాయని సూచన

సీఎం రేవంత్ రెడ్డి ఎవరినీ బ్లాక్‌మెయిల్ చేయరని స్పష్టీకరణ

హైదరాబాద్, పవర్ న్యూస్

తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈ నిర్ణయం బాధ కలిగించేదే అయినా, పార్టీ క్రమశిక్షణే అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

కొండా సురేఖ కుమార్తె సుస్మిత పార్టీపై చేసిన తీవ్ర వ్యాఖ్యలను సురేఖ వెంటనే ఖండించకపోవడాన్ని ఏఐసీసీ చాలా తీవ్రంగా పరిగణించిందని మహేశ్ గౌడ్ తెలిపారు. ఆమె వైఖరి అభ్యంతరకరంగా ఉందని, అందుకే క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా అధిష్ఠానం ఈ చర్యలు తీసుకుందని వివరించారు. పార్టీలో ఏవైనా సమస్యలు ఉంటే చర్చించడానికి పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్, ప్రధాన కార్యదర్శి వంటి అనేక అంతర్గత వేదికలు ఉన్నాయని గుర్తుచేశారు. వాటిని కాదని బహిరంగంగా మీడియాతో మాట్లాడటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు."కాంగ్రెస్ పార్టీలో ఏ నాయకుడైనా మాట్లాడేటప్పుడు హద్దులు దాటితే చర్యలు తప్పవు" అని ఆయన అన్నారు. అయితే, కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆమె పార్టీలో ఉంటే భవిష్యత్తులో తప్పకుండా అవకాశాలు లభిస్తాయని సూచనప్రాయంగా చెప్పారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎవరినీ రాజకీయంగా బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరం లేదని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా పార్టీ బీసీలకు ప్రాధాన్యత ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా ఉన్న కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే.

## ఫిబ్రవరి వరకు ఎల్‌నినో!

భారత్‌పై తీవ్ర ప్రభావం.. కరువు, భారీ ఉష్ణోగ్రతలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఏర్పడిన ఎల్‌నినో పరిస్థితులు రాబోయే రోజుల్లో మరింత బలపడి, అత్యంత తీవ్రమైన స్థాయికి చేరే అవకాశం ఉందని ప్రపంచ వాతావరణ సంస్థ(డబ్ల్యూఎంవో) తెలిపింది. ఇది వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగనుందని పేర్కొంది. ఫలితంగా వర్షాలు, ఉష్ణోగ్రతలపై ప్రభావం చూపనుందని, కరువు, ఉష్ణోగ్రతలు భారీగా పెరగనున్నాయని, వరదలు సంభవించే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు డబ్ల్యూఎంవో సెక్రటరీ జనరల్ సెలెస్టే సాలో గురువారం ఓ నివేదికలో పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం భారత్‌పై ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. కాగా, భారత వాతావరణ విభాగం(ఐఎండీ) సైతం ఎల్‌నినో 2027 ఫిబ్రవరి వరకు కొనసాగనుందని ఇప్పటికే పేర్కొంది. ప్రస్తుత నెలలో దీర్ఘకాలిక సగటులో 91 శాతం కంటే తక్కువగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంటుందని పేర్కొంది.

## సర్టిఫికెట్లు లేకున్నా అప్లై చేసుకోవచ్చు..

కొత్త పింఛన్లకు సెప్టెంబర్ 15 చివరి తేదీ

కొత్త పింఛన్ కోసం ఎదురుచూస్తున్న అర్హులకు తెలంగాణ ప్రభుత్వం ఊరటనిచ్చింది. దరఖాస్తు సమయంలో ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో లేకపోయినా.. వాటి కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ముందుగా కొత్త పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం, సెర్ప్ వెల్లడించింది. దీంతో సర్టిఫికెట్లు రావడంలో జాప్యం కారణంగా దరఖాస్తు గడువు మిస్ అవుతుందేమోనని ఆందోళన చెందుతున్న వారికి ఉపశమనం లభించింది.ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో కొత్త పింఛన్ల కోసం దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. అయితే దివ్యాంగుల సర్టిఫికెట్లు, కులం, ఆదాయం, మరణ ధ్రువీకరణ పత్రాలు పొందడంలో ఆలస్యం జరుగుతున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ, తహసీల్దార్ కార్యాలయాలు, సదరం క్యాంపుల నుంచి సర్టిఫికెట్లు పొందేందుకు సమయం పడుతుండటంతో అర్హులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కేఆర్ఎంబీ కీలక సూచనలు

హైదరాబాద్, పవర్ న్యూస్

ఉమ్మడి జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) తెలుగు రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. కేవలం విద్యుత్ ఉత్పత్తి అవసరాల కోసం జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేయవద్దని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను బోర్డు స్పష్టంగా ఆదేశించింది.ప్రస్తుతం కృష్ణా బేసిన్‌లోని ఉమ్మడి ప్రాజెక్టులలో నీటి లభ్యత ఆశాజనకంగా లేదని, అందువల్ల అందుబాటులో ఉన్న జలాలను అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని బోర్డు నొక్కి చెప్పింది. ఇరు రాష్ట్రాల తాగునీటి అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించడంతో పాటు, ముఖ్యంగా పోతిరెడ్డిపాడు నుండి నీటి విడుదలను నియంత్రించాలని స్పష్టం చేసింది.నీటి ఎద్దడి నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి అవసరాలకే ప్రాధాన్యం ఇవ్వాలని విభజన చట్టంలో స్పష్టంగా ఉందని బోర్డు గుర్తు చేసింది. ఉభయ రాష్ట్రాలు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని, నీటి వినియోగంలో సంయమనం పాటించాలని కోరింది. నీటి కొరత తీవ్రంగా ఉన్నందున, వృథాను అరికట్టి ఇరు రాష్ట్రాలు సమన్వయంతో వ్యవహరించాలని హితవు పలికింది.

# శ్రీశైలంలో విద్యుదుత్పత్తిని నిలిపేయండి

తెలంగాణకు కృష్ణా బోర్డు లేఖ

ఏపీ తాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచన

కృష్ణా జలాల పంపిణీపై ప్రతిష్ఠంభన

తెలుగు రాష్ట్రాల మధ్య కుదరని సయోధ్య

హైదరాబాద్, సెప్టెంబరు 4

శ్రీశైలం జలాశయం నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసి, నీటిని దిగువకు వదిలిపెట్టడంపై కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) అభ్యంతరం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 షెడ్యూల్-11లోని పేరా-2, 3ని నియమాలను పాటిస్తూ తక్షణమే జలవిద్యుత్ ఉత్పాదన నిలిపివేయాలని తెలంగాణ నీటిపారుదల శాఖ కార్యదర్శికి కృష్ణాబోర్డు శుక్రవారం లేఖ రాసింది. శ్రీశైలంలోని నీటి నిల్వను తాగునీటి అవసరాల కోసమే వాడుకోవడానికే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. నీటి వినియోగం విషయంలో తాగునీటికి, సాగునీటికి మధ్య పోటీ ఏర్పడినప్పుడు తొలుత తాగునీటి అవసరాలే ముఖ్యం అని కృష్ణా బోర్డు పేర్కొంది. శ్రీశైలం ఎడమగట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పాదన చేస్తూ సాగర్‌లో అవసరాలు లేకున్నా నీటిని తరలిస్తున్నారని, తక్షణమే జలవిద్యుత్ ఉత్పాదనను అడ్డుకోవాలని కేంద్ర జలశక్తి శాఖకు ఇటీవలే, కృష్ణాబోర్డుకు శుక్రవారం ఏపీ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ లేఖ రాశారు. శ్రీశైలంలో నీటి మట్టం తగ్గిపోతున్నందున.. ఏపీ తాగునీటి అవసరాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నివేదించారు. ఏపీ లేఖపై కృష్ణాబోర్డు శరవేగంగా స్పందించి.. తెలంగాణకు అత్యవసరంగా లేఖ రాసింది. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుందని, దీనివల్ల ప్రస్తుత నీటి సంవత్సరంలో రిజర్వాయర్లు పూర్తిస్థాయిలో నిండే అవకాశాలు లేవని పేర్కొంది. అంతంతమాత్రంగా ఉన్న నిల్వలను పొదుపుగా వాడుకోవడం అవసరమని, ఈ నిల్వలన్నీ తాగునీటి అవసరాలకే వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపింది.

# శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆలయాల్లో ఎమ్మెల్యే నాయిని ప్రత్యేక పూజలు





(హనుమకొండ -- పవర్):
శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, వారి సతీమణి శ్రీమతి నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి గారు శుక్రవారం పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ?ములుగు రోడ్డులోని ప్రముఖ శ్రీశ్రీకృష్ణ మందిరం (ఇస్కాన్)లను సందర్శించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ?అనంతరం వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందారు. తదుపరి సమీపంలోని శ్రీ షిరిడీ సాయినాథుని ఆలయాన్ని సందర్శించి సాయినాథుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం ప్రజల జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభ్రాతృత్వం నింపాలని కోరుకున్నారు.

భగవంతుని ఆశీస్సులతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సద్ల వంశీకృష్ణ

# సంస్కృతీ సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత మనదే

### ఎమ్మెల్యే నాయిని

(హనుమకొండ - పవర్):
మన ప్రాచీన సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షిస్తూ, వాటి విశిష్టతను రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలందరూ కలిసికట్టుగా పండుగలను జరుపుకోవడం ఎంతో సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. హనుమకొండలోని 61వ డివిజన్ నవయూత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు, ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.



యువత మన సంప్రదాయాలను కొనసాగిస్తూ, సమాజంలో ఐక్యతను పెంపొందించేలా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. ?ఈ కార్యక్రమంలో నవయూత్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సద్ల వంశీకృష్ణ

## బీఆర్ఎస్‌కు మరో షాక్: కాంగ్రెస్‌లో చేరిన నల్లబెల్లి బీఆర్ఎస్ నాయకులు



(సంగెం-- పవర్):
సంగెం మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలోకి వచ్చిన ఎరుకల ఐలయ్య, ఎరుకల రాజు, బోగుట సుమన్, రాజా మోహన్, కోదూరి వేణులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకూ విశ్వాసం పెరుగుతోందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సద్ల వంశీకృష్ణ

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



(హన్మకొండ - పవర్):
హన్మకొండ నగరానికి చెందిన డాక్టర్ నికిత (కల్యాణి) -- సత్యప్రకాశ్ ల వివాహ మహోత్సవం శుక్రవారం హన్మకొండలోని పి.జి.ఆర్. గార్డెన్స్‌లో వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పి.జి.ఆర్. గార్డెన్స్‌లో జరిగిన శుభకార్యానికి విచ్చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు, నూతన వధూవరులైన డాక్టర్ నికిత -- సత్యప్రకాశ్ జంటను కలిసి అక్షతలు వేసి ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం నూరేళ్ల పాటు సంతోషంగా, ఆయురారోగ్యాలతో సాగాలని ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ మహోత్సవంలో వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పలువురు ప్రముఖులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సద్ల వంశీకృష్ణ



## నూతన వధూవరులను ఆశీర్వదించిన డీసీసీ అధ్యక్షుడు అయూబ్

(వరంగల్ -- పవర్):
వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఉర్సుగుట్ట నాని గార్డెన్స్‌లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వడ్డేపల్లి ప్రకాష్ గారి తమ్ముడి కుమార్తె స్టెల్లా - అఖిలాష్ ల వివాహ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అయూబ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్ గార్లతో కలిసి హాజరైన డీసీసీ అధ్యక్షుడు అయూబ్ గారు, నూతన వధూవరులైన స్టెల్లా - అఖిలాష్‌లను అక్షతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం వారి దాంపత్య జీవితం ఆనందమయంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ శుభకార్యక్రమంలో ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ కందుకూరి పూర్ణచందర్, 43వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాడుగుల రాజుకుమార్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరి, మాజీ కార్పొరేటర్ ఈదురు అరుణ - విక్టర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కమాలుద్దీన్, మహ్మూద్, మేకల నవీన్, శివకుమార్ తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సద్ల వంశీకృష్ణ

## ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహానికి స్థలం కేటాయించండి

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ప్రజా సంఘాల వినతి



(హనుమకొండ - పవర్):
హనుమకొండ జిల్లా కేంద్రంలో ప్రజాయుద్ధ నౌక గద్దరన్న విగ్రహ ఏర్పాటుకు తగిన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారికి వినతిపత్రం సమర్పించారు. ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు ప్రజా సంఘాల నాయకులు ఇచ్చిన వినతిపత్రాన్ని తక్షణమే స్పందించి ముందడుగు వేసేలా ఫార్వర్డ్ చేసినందుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారికి నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ప్రత్యేకాంధ్ర రాష్ట్రావిర్భావంలో గద్దరన్న పాత్ర అత్యంత కీలకమైనదని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విగ్రహాలను ఏర్పాటు చేసుకుని, పీడిత ప్రజల విముక్తి పోరాటంలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గద్దర్ విగ్రహ స్థాపన కమిటీ చైర్మన్ కోండ్ర నర్సింగరావు, బీసీ జేఏసీ నాయకులు డాక్టర్ తిరునహరి శేషు, విసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్, డీబీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చుంచు రాజేందర్, ప్రజా సంఘాల నాయకులు గజాల గోవర్ధన్, గద్దర్ సాంబయ్య, పి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సద్ల వంశీకృష్ణ



## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్నా డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి

(హనుమకొండ -- పవర్):
శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా ఛైర్మన్, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్, 'ఒయాసిస్' (OASIS) ప్రెసిడెంట్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి గారు కుటుంబసమేతంగా శ్రీకృష్ణ మందిరం (ఇస్కాన్)లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.వరంగల్‌లోని శ్రీకృష్ణ దేవాలయం (ఇస్కాన్)లో జరిగిన ఈ వేడుకల్లో డాక్టర్ విజయచందర్ రెడ్డి గారు వారి సతీమణి మరియు మనుమరాలితో కలిసి స్వామివారికి భక్తిశ్రద్ధలతో అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి దివ్య ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యా లతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, అర్చకులు, పలువురు ప్రముఖులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సుడ్ల వంశీకృష్ణ

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఒయాసిస్ ఛైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి



(హన్మకొండ -- పవర్):
హన్మకొండలోని పి.జి.ఆర్. గార్డెన్స్‌లో ప్రముఖ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ నవీన్ కోరివి గారి సోదరి డాక్టర్ నికిత -- సత్య ప్రకాశ్ ల వివాహ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌ఛార్జ్, 'ఒయాసిస్' ప్రెసిడెంట్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పి.జి.ఆర్. గార్డెన్స్‌లో జరిగిన ఈ శుభకార్యానికి విచ్చేసిన డాక్టర్ విజయచందర్ రెడ్డి గారు, నూతన వధూవరులను కలిసి అక్షతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో మరియు ఆనందంగా సాగాలని ఆకాంక్షిస్తూ వధూవరులకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వివాహ మహోత్సవంలో వధూవరుల కుటుంబ సభ్యులు, ప్రముఖ వైద్యులు, బంధుమిత్రులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.
– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సుడ్ల వంశీకృష్ణ

# పాడి గేదెల పెంపకంతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
### (కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం)





(పరకాల -- పవర్):
పాడి గేదెల పెంపకంతో పేద దళిత కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు అన్నారు. శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన దళిత లబ్ధిదారులకు 96 యూనిట్ల పాడి గేదెల మంజూరి పత్రాలను (ప్రొసీడింగ్స్) ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అంతకుముందు పశువైద్యులు లబ్ధిదారులకు పాడి గేదెల పెంపకం, పశువులకు అందించాల్సిన పోషకాహారం, వ్యాధుల నివారణ, వ్యాధి నిరోధక టీకాలు మరియు వాతావరణ మార్పుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ.. దళిత కుటుంబాల ఆర్థిక స్వావలంబన, జీవన ప్రమాణాల మెరుగుదలే లక్ష్యంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తమ ప్రభుత్వం, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకుందని స్పష్టం చేశారు.

**ఇందిరా మహిళా డైరీ ద్వారా 40 వేల కుటుంబాలకు గేదెల పంపిణీ**

పరకాల ఇందిరా మహిళా డైరీ ద్వారా రాబోయే 2 సంవత్సరాలలో దాదాపు 40 వేల కుటుంబాలకు, ప్రతి ఇంటికి 2 గేదెలను అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. యూనిట్ కాస్ట్ 2 లక్షలు కాగా, అందులో ప్రభుత్వం ?1,60,000 సబ్సిడీ మరియు 40,000 బ్యాంక్ లోన్ ఇస్తోందని తెలిపారు. నేడు ఆత్మకూరు మండలానికి 72 యూనిట్లు, దామెర మండలానికి 24 యూనిట్ల ప్రొసీడింగ్స్ పత్రాలను అందించామన్నారు.పాడి గేదెల పెంపకం ద్వారా పేద కుటుంబాలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థిక ఆదాయాన్ని పెంచుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం మారిన వాతావరణ పరిస్థితుల్లో పశువులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉన్నందున రైతులు పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సకాలంలో టీకాలు వేయిస్తూ పాల ఉత్పత్తిని పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.
– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సుడ్ల వంశీకృష్ణ

# నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబూ లాల్‌కు ధర్మ సమాజ్ పార్టీ నాయకుల మర్యాదపూర్వక సత్కారం

(ఆత్మకూరు -- పవర్):
హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబూ లాల్‌ను ధర్మ సమాజ్ పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.?ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు మైదం రవి, ఎస్.కె. సలీం పాషా, మరియు మండల అధ్యక్షులు బాగాజీ రజినీకాంత్ పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.
– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సుడ్ల వంశీకృష్ణ



## ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజినీకాంత్‌కు 'పవర్' దినపత్రిక ద్వారా ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు

(ఆత్మకూరు -- పవర్):
ధర్మ సమాజ్ పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు బాగాజీ రజినీకాంత్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు పలువురు నాయకులు, శ్రేయోభిలాషులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రజా సేవలో రజినీకాంత్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ ప్రత్యేక సందర్భంలో బాగాజీ రజినీకాంత్ గారికి 'పవర్' దినపత్రిక యాజమాన్యం మరియు విలేకరుల బృందం తరపున జన్మదిన హృదయపూర్వక శుభాకాంక్షలు.
– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సుడ్ల వంశీకృష్ణ

# గురువు - కనిపించే దైవం

## పవర్ పత్రిక ప్రత్యేక కథనం



?"గురువు వెలిగిస్తే విద్యార్థి వెలుగుతాడు... విద్యార్థి వెలిగితే సమాజం వెలుగుతుంది!"

ఓదెల చంద్రమౌళి
(ప్రజ్ఞ అకాడమీ)

గురువును స్మరిస్తూ
భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉంది.

"గురుర్ బ్రహ్మా గురుర్ విష్ణుః
గురుర్దేవో మహేశ్వరః ।
గురుః సాక్షాత్ పరబ్రహ్మ
తస్మై శ్రీ గురవే నమః ॥"

?అర్థం: గురువు జ్ఞానాన్ని అందిస్తాడు, విద్యార్థిని సరైన మార్గంలో నడిపిస్తాడు, అజ్ఞానాన్ని తొలగిస్తాడు. అందుకే గురువును దైవంతో సమానంగా భావిస్తాం.

గురువు కేవలం పాఠాలు చెప్పేవాడు కాదు... జీవితాన్ని ఎలా జీవించాలో నేర్పే నిరంతర మార్గదర్శి.

**1. జ్ఞానజ్యోతి**

"దీపం తాను కరిగినా, వెలుగును పంచడం ఆపదు."
ప్రాచీన కాలం నుంచే భారతదేశంలో గురువుకు గొప్ప గౌరవం ఉంది. గురుకుల వ్యవస్థలో విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, సంస్కారం నేర్పించేవారు. తక్షశిల, నలంద వంటి విద్యాకేంద్రాలు ప్రపంచానికి జ్ఞానాన్ని అందించాయి. భారతదేశం జ్ఞానాన్ని పొందడమే కాదు---ప్రపంచానికే పంచింది.

**2. విద్య -- వ్యాపారం కాదు**

"పుస్తకాన్ని కొనగలం... జ్ఞానాన్ని కొనలేం."
ఈరోజు విద్య ఖరీదైనదిగా మారుతున్న పరిస్థితిని చూస్తున్నాం. కానీ విద్య ఒక వ్యాపార వస్తువు కాదు. డబ్బుతో పుస్తకాలు, సౌకర్యాలు కొనవచ్చు... కానీ జ్ఞానం, విలువలు, సంస్కారాన్ని కొనలేం.

**3. గురువు త్యాగం**

"తన సౌకర్యం కంటే విద్యార్థి భవిష్యత్తే గురువుకు ముఖ్యం."
గురువుకు కూడా కుటుంబ సమస్యలు, వ్యక్తిగత బాధలు ఉంటాయి. అయినప్పటికీ తరగతి గదిలోకి వచ్చినప్పుడు వాటిని పక్కనపెట్టి విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేస్తాడు. ప్రతి విద్యార్థిలో ఒక భావి భారత పౌరుడిని చూస్తాడు. విద్యార్థి విజయమే గురువుకు లభించే గొప్ప బహుమతి.

**4. బోధన -- సేవ**

"వృక్షం తన ఫలాన్ని తాను తినదు; గురువు తన జ్ఞానాన్ని తనకోసం దాచుకోడు."
తన విద్యార్థి తనకంటే ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించే ఏకైక వృత్తి ఉపాధ్యాయ వృత్తి. విద్యార్థి ఎదుగుదలే గురువు విజయానికి నిజమైన కొలమానం.

**5. రాయి నుంచి శిల్పం**

"శిల్పి చేతిలో రాయి శిల్పమవుతుంది; గురువు చేతిలో విద్యార్థి జీవితమవుతుంది."
ప్రతి విద్యార్థిలో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. దాన్ని గుర్తించి, తప్పులను సరిదిద్ది, సరైన దిశ చూపించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచేది గురువు. గురువు పాఠాన్ని మాత్రమే కాదు---భవిష్యత్తును కూడా మలుస్తాడు.

**6. గురువును గౌరవిద్దాం**

"గురువు గౌరవం తగ్గితే, విద్య గౌరవం కూడా తగ్గుతుంది."
నేడు కొన్ని సందర్భాల్లో విద్యార్థులు ఉపాధ్యాయులను అవమానించడం, దురుసుగా ప్రవర్తించడం, దాడులకు పాల్పడడం వంటి ఘటనలు కనిపిస్తున్నాయి. ఇది కేవలం ఒక గురువుకు జరిగిన అవమానం కాదు... ఇది విద్యకు, క్రమశిక్షణకు, సమాజ భవిష్యత్తుకు జరిగిన అవమానం.

**7. క్రమశిక్షణ అవసరం**

"దారం లేని గాలిపటం ఎటు వెళ్తుందో తెలియదు."
విద్యార్థులకు స్వేచ్ఛ అవసరం. కానీ ఆ స్వేచ్ఛకు దిశ చూపేది క్రమశిక్షణ.
శిక్షణ ఉండాలి---హింస ఉండకూడదు.
క్రమశిక్షణ ఉండాలి---అవమానం ఉండకూడదు.
స్వేచ్ఛ ఉండాలి---అదుపుతప్పకూడదు.

**8. తల్లిదండ్రులు -- గురువులు**

"రెండు చేతులు కలిస్తేనే బలమైన భవిష్యత్తు నిర్మించగలం."
తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యర్థులు కాదు. ఇద్దరి లక్ష్యం ఒక్కటే---పిల్లల భవిష్యత్తు. ఇద్దరూ కలిసి పనిచేసినప్పుడు విద్యార్థి మరింత బలంగా ఎదుగుతాడు.

**9. AI మరియు గురువు**

AI సమాధానం ఇవ్వగలదు... గురువు దిశ చూపగలడు."
AI విద్యార్థులకు సమాచారం, వివరణ, అభ్యాసంలో సహాయం చేయగలదు. కానీ గురువు విద్యార్థి భావాలను అర్థం చేసుకుని




ప్రోత్సహించగలడు. AI సమాచారం ఇస్తే, గురువు ఆ సమాచారానికి విలువ నేర్పుతాడు.
AI + TEACHER R BETTER EDUCATION
AI గురువుకు ప్రత్యర్థి కాదు---గురువుకు ఒక శక్తివంతమైన సహాయక సాధనం మాత్రమే.

**10. గురువు -- సమాజ నిర్మాత**

"భవనాలు నగరాలను నిర్మిస్తాయి; గురువులు పౌరులను నిర్మిస్తారు."
అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు, టెక్నాలజీ కాదు. మంచి మనుషులను తయారు చేయడమే నిజమైన అభివృద్ధి. ఆ మంచి మనుషులను తీర్చిదిద్దడంలో గురువు పాత్ర అత్యంత గొప్పది.

ముగింపు

"ఈరోజు గురువును గౌరవిస్తే... రేపటి భవిష్యత్తును కాపాడినట్టే."
- గురువు ఒక ఉద్యోగి మాత్రమే కాదు... గురువు ఒక జాతి నిర్మాత.
- మంచి గురువు - మంచి విద్యార్థి
- మంచి విద్యార్థి - మంచి కుటుంబం
- మంచి కుటుంబం - మంచి సమాజం
- మంచి సమాజం - బలమైన దేశం
- దేశ భవిష్యత్తు కేవలం పార్లమెంటులోనే కాదు---ప్రతి తరగతి గదిలో నిర్మించబడుతుంది. ఆ తరగతి గది మధ్యలో నిలబడి ఉన్న వ్యక్తి---గురువు.
- గురువును గౌరవిద్దాం, విద్యను గౌరవిద్దాం, క్రమశిక్షణను కాపాడుదాం, విద్యార్థుల భవిష్యత్తును నిర్మిద్దాం!

- "గురువు వెలిగించిన జ్ఞానదీపం... తరతరాలకు వెలుగునిస్తుంది!"
- గురువులకు శతకోటి వందనాలు! ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

# THE TEACHER – THE LIGHT BEHIND EVERY LIFE

## INSPIRING ESSAY BY SCIENCE TEACHER CHANDRAMOULI ODELA HIGHLIGHTS THE NOBLE PROFESSION

**(HANAMKONDA – POWER)**

On the occasion of Teachers' Day, renowned Science Teacher Chandramouli Odela presented an inspiring reflection titled "The Teacher – The Light Behind Every Life," emphasizing the invaluable role teachers play in shaping minds, character, and the nation's future.?Highlighting the ancient Indian ethos of "Gurur Brahma, Gurur Vishnuh," Chandramouli Odela noted that education transcends textbooks, serving as a guiding force to navigate life, overcome failures, and build core human values. Reflecting on India's historical educational legacy—from the traditional Gurukula system to world-famous learning centers like Takshashila and Nalanda—he stressed that wisdom and character cannot be treated as commodities.?Addressing modern challenges, the essay draws attention to crucial societal topics:?The Teacher's Sacrifice & Vision: Teachers put aside personal struggles to mentor future doctors, engineers, leaders, and thinkers, taking pride in seeing their students excel.?Sculpting Potential: Just as a skilled sculptor transforms a raw stone, a dedicated teacher identifies hidden talents, corrects mistakes, and instills confidence.?Mutual Respect & Discipline: Calling for restored dignity and communication in classrooms, he emphasized that discipline is guidance to secure a better future rather than suppression.?Parent-Teacher Synergy: Parents and teachers must act as partners working together toward the child's holistic growth.?AI vs. The Human Touch: While Artificial Intelligence can deliver information and answer queries, it cannot replace the empathy, inspiration, and moral direction provided by a teacher. Technology must serve as an empowering tool rather than a substitute.?Concluding the tribute, Chandramouli Odela called upon society to respect and support teachers, describing them as true nation-builders whose work inside classrooms shapes the future of families, communities, and the country.



– Power news District Staff Reporter, Irsadla Vamshikrishna



## బ్రాంజ్ గ్లామర్‌లో అనన్య మెరుపులు

బాలీవుడ్ నటి అనన్య పాండే తాజాగా పంచుకున్న గ్లామరస్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముంబైలో జరిగిన లగ్జరీ బ్రాండ్ కార్యక్రమంలో బ్రాంజ్ రంగు గౌన్‌లో రాయల్ లుక్‌తో ఆకట్టుకున్నారు. 'పియాజె' ప్రమోషన్స్ కోసం రాహుల్ మిశ్రా రూపొందించిన 'దేవి' కలెక్షన్‌కు చెందిన ఫ్లోర్ లెంగ్త్ కౌచర్ గౌన్‌ను ధరించారు. డీప్ వీ-నెక్, నడుము వద్ద ప్రత్యేక నాట్ డిజైన్, ప్లీటింగ్, ఆర్టిస్టిక్ డ్రేపింగ్‌తో ఈ డ్రెస్ ఆమె గ్లామర్‌ను మరింత హైలైట్ చేసింది. స్టైలిస్ట్ ప్రియాంక కపాడియా బదానీ రూపొందించిన ఈ లుక్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.







## నందితా శ్వేత ట్రెడిషనల్ మ్యాజిక్

**పింక్-బ్రౌన్ చీరలో నందితా అందాలు**
**వింటేజ్ స్టైల్‌తో ఆకట్టుకున్న హీరోయిన్**

తెలుగు, తమిళ చిత్రాల నటి నందితా శ్వేత వింటేజ్ లుక్‌లో అభిమానులను ఆకట్టుకుంటున్నారు. పింక్, బ్రౌన్ కాంబినేషన్ చీరతో పాటు సంప్రదాయ నగలు, ఎర్రని పూల అలంకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జడను ముందుకు వేసుకుని మెట్లపై కూర్చొని ఇచ్చిన పోజులు ఫొటోలకు వింటేజ్ ఫీల్‌ను తీసుకొచ్చాయి. సింపుల్ మేకప్, హావభావాలతో సహజమైన అందాన్ని చాటుతూ సోషల్ మీడియాలో ప్రశంసలు అందుకుంటున్నారు.

## రాయల్ లుక్‌లో రచ్చ చేస్తున్న నభా



'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న నటి నభా నటేష్ తాజా ఫొటోషూట్‌తో అభిమానులను ఆకట్టుకుంటున్నారు. రస్ట్ ఆరెంజ్ బ్లౌజ్‌కు ఎంబ్రాయిడరీ వర్క్‌తో కూడిన డ్రేప్డ్ శారీని జత చేసి రాయల్ లుక్‌లో మెరిశారు. బ్లాక్ పోల్కా-డాట్ అవుట్‌ఫిట్, భారీ బంగారు ఆభరణాలు ఆమె అందాన్ని మరింత హైలైట్ చేశాయి. క్లాసిక్ మేకప్, ప్రశాంతమైన హావభావాలతో కెమెరాకు ఇచ్చిన పోజులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫ్యాషన్ డిజైనర్ నిహా వర్మ స్టైలింగ్ చేసిన ఈ లుక్‌లో నభా ఎలిగెన్స్‌తో మెరిసిపోగా, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## గోల్డెన్ గ్లామర్‌లో మెరిసిన అనుపమ

నటి అనుపమ పరమేశ్వరన్ గోల్డెన్ లుక్‌లో అభిమానులను ఆకట్టుకుంటున్నారు. బంగారు రంగు చీరకు ఎంబ్రాయిడరీ బ్లౌజ్‌ను జత చేసి ట్రెడిషనల్–మోడ్రన్ ఫ్యూజన్ స్టైల్‌లో మెరిశారు. కర్లీ హెయిర్, సింపుల్ ఆభరణాలు, సహజమైన మేకప్ ఆమె అందాన్ని మరింత ఇనుమడింపజేశాయి. భారీ ఆభరణాలు, అతిగా మేకప్‌కు దూరంగా సహజమైన అందానికే ప్రాధాన్యం ఇచ్చిన ఈ లుక్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది.